క్లుప్తంగా

నర్సరీ యజమానులు నాణ్యమైన మొక్కలనందించాలి



వెల్దుర్తి: నర్సరీ యజమానులు నాణ్యమైన మొక్కలనందించాలని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గుండ్లపాడు గ్రామంలోని శ్రీ రామాంజనేయ నర్సరీని ప్రారంభించి మాట్లాడారు. నర్సరీ యజమానులు రైతులకు కావాల్సిన రకాల మిర్చి మొక్కలను అందించాలన్నారు. ప్రభుత్వం గుర్తించిన కంపెనీలకు చెందిన విత్తనాలను పెంచాలన్నారు. మిర్చి మొక్కలను రైతులకు అందుబాటు రేటులో అమ్మి రైతులకు సహకరించాలన్నారు. చింతా కొండలు ఏర్పాటు చేసిన శ్రీ రామాంజనేయ నర్సరీని రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం నర్సరీ యజమాని కుటుంబం ప్రభుత్వ విప్ పీఆర్కే, మండల పరిషత్ అధ్యక్షుడు చింతా శివరామయ్యను పూలమాల వేసి శాలువాతో సత్కరించారు.

పవన్ కళ్యాణ్‌కు తగిన బుద్ధి చెబుతాం



మాచర్ల: రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వలంటీర్లు, సచివాలయ వ్యవస్థను అమలులోకి తెచ్చి కరోనా విపత్కర కాలంలో సైతం ప్రతి ఇంటింటికి తిరిగి సేవలందించిన వలంటీర్ వ్యవస్థను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై 16వ సచివాలయ వలంటీర్లు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. పలువురు మాట్లాడుతూ రాష్ట్ర నాయకుడు 53 శాతం మహిళలున్న వలంటీర్లను విస్మరించి ఈ రాష్ట్రంలో మహిళల డేటా తీసుకుని ఆటలాడుతున్నారని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ కుటుంబంతో సహా మరో 50 కుటుంబాలు చూసే మేము అంత ద్రోహులమా? మాకు అక్క చెల్లెళ్ళు లేరా? మేము మాత్రం మనుషులము కాదా? ఎవరి కుటుంబాలను అమ్మేస్తాం. అసలు బుద్ధుండి మాట్లాడుతున్నారాని మహిళా వలంటీర్లు తీవ్ర స్థాయిలో ప్రదర్శన జరిపి పవన్ కళ్యాణ్‌కు ఛీ ఛీ పలుకుతూ అసహ్యించుకొన్నారు. కార్యక్రమంలో మహిళా వాలంటీర్లు, గ్రామ సచివాలయ వాలంటీర్లు, గృహ సారధులు కందుకూరి రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జెట్టిపాలెం(రెంటచింతల): మండలంలోని జెట్టిపాలెం ఆదర్శ పాఠశాల(ఏపి మోడల్ స్కూల్)లో ప్రవేశానికి 2023-24 విద్యాసంవత్సరానికి ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కె. పాపయ్య కోరారు. బుధవారం ఆయన పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు లాటరీ పద్ధతి ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయిస్తారన్నారు. ఆంగ్లంలో ఉచితంగా విద్యాబోధన జరుగుతుందన్నారు. 6వ తరగతిలో ప్రవేశానికి 20 ఖాళీలు ఉన్నాయని ఓసి,బిసి కులాలకు చెందిన విద్యార్థులు 2011 సెప్టెంబర్ 1 నుంచి 2013 ఆగస్టు 31వ తేదీ మధ్యలో జన్మించి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన విద్యార్థులకు (2009 సెప్టెంబర్-1 నుంచి 2011 ఆగస్టు 31) రెండేళ్ల మినహాయింపు ఉంటుందన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2021-22లో 4వ తరగతి చదివి ఉండాలని, 2022-23లో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలన్నారు. వరుసగా రెండు విద్యాసంవత్సరాల్లో రెగ్యులర్‌గా చదవడంతో పాటు ఐదో తరగతి పూర్తి చేసిన వారికి మాత్రమే ఆరో తరగతిలో ప్రవేశం ఉంటుందన్నారు. . పూర్తి వివరాలకు పాఠశాలలో ప్రిన్సిపల్‌ను సంప్రదించాలన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు మెరిట్ ప్రకారం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులలో చేరేందుకు 10వ తరగతి పాసైన విద్యార్థులు నేరుగా స్కూల్‌లోనే దరఖాస్తులను అందచేయాలన్నారు.

ఉపాధ్యాయులతో ఎంఈఓ సమీక్ష

మాచర్ల రూరల్: నూతన విద్యా విధానం అనుగుణంగా ఉపాధ్యాయుల బోధన అందించాలని ఎంఈఓ వేముల నాగయ్య కోరారు. బుధవారం మండలంలోని న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయులకు ఇంటరాక్టీవ్ ఫ్లాట్ ప్యానెల్ శిక్షణ తరగతులనుద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యా విధానంలో వచ్చిన మార్పులను బట్టి బైజూస్ కంటెంట్, ఆండ్రాయిడ్ బాక్సు ద్వారా కనెక్ట్ చేసి బోధన అందించాలని సూచించారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలు, పదోన్నతుల వంటి విషయాల పై వారికి వివరించారు. అలాగే నూతన విద్యా విధానంలో జరుగుతున్న మార్పుల పై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఎపిఓ రఫీ, న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రెటరీ జున్నా శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ జగదీష్‌రెడ్డి, మాచర్ల, దాచేపల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం కల సాకారం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్లరూరల్: ప్రభుత్వ పరిపాలన ప్రతి గడపకు తీసుకుని వచ్చి గ్రామ స్వరాజ్యం కలను సాకారం చేసిన ప్రజా నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి బ్యాంక్ బజార్ నుంచి నిర్వహించారు.

ప్రతి ఇంటా హారతులే..

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తుమ్మలచెరువు గ్రామంలో పండుగ వాతావరణలా జరిగింది. మహిళలు హారతులు పడుతూ వారి ఆనందాన్ని వ్యక్తం చేస్తే... మగవారు మాత్రం ప్రతి వీధుల్లో ఎమ్మెల్యే నడిచే బాటలో బంతిపూలతో వర్షం కురిపిస్తూ బంతిపూల మీద ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని ఊరు మొత్తం తిప్పారు. గత ప్రభుత్వంలో పింఛన్ తీసుకోవాలంటే గంటల గంటల తరబడి ఎండలో నిలబడి అవస్థలు పడి తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని, కానీ నేడు గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్‌వ్యవస్థ ద్వారా మీ ఇంటికే పింఛన్ అందుతుందని ఆయన అన్నారు. సచివాలయ వ్యవస్థ అనే పాలన సౌలభ్యాన్ని తీసుకుని వచ్చిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, ఈ వ్యవస్థ భారత దేశానికి మొత్తానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. 100 సంవత్సరాల క్రితం భూ సర్వే చేశారని, ఎన్ని ప్రభుత్వాలు వచ్చి పోయినా ఎవ్వరు చేయని భూ సర్వేను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేయిస్తున్నారని ఆయన అన్నారు. ఎన్ని ఎకరాలు ఉన్నా, ఎన్ని సెంట్లు ఉన్నా నికరంగా కొలిచి వారికి శాశ్వత హక్కు కలిగించే ఏర్పాటు భూ సర్వే ద్వార సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.



లబ్ధిదారులకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

నారా లోకేష్‌తో మాకు పోటీనా..

యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడతాడు లోకేష్ బాబు అంటే వైఎస్సార్ సీపీ నాయకులకు భయమేస్తుందంటున్నారు లోకేష్‌బాబుకు ప్రశాంతతకు ప్రశాంత అత్తకు తేడా తెలియదు ఆయనను చూసి మేము భయపడాలా, ఇది ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర దౌర్భాగ్యమని ఆయన అన్నారు. లోకేష్‌కు జగన్ మోహన్‌రెడ్డికి పోలికి ఏమిటి తండ్రి చనిపోతే సోనియా గాంధిని సైతం ఎదిరించి సొంత పార్టీ పెట్టి 151 మంది ఎమ్మెల్యేలను ఒంటి చేత్తో గెలిపించిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మీ తండ్రి ముఖ్యమంత్రి, నువ్వు అడ్డదారిలోవచ్చిన మంత్రివి, ఎమ్మెల్యేగా గెలవలేదు నువ్వు మాతో పోటీ ఏమిటి అని ఆయన అన్నారు. యరపతినేని శ్రీనివాసరావు ఈ నియోజకవర్గంలో ఒక బడి అయినా కట్టించాడా, ఒక హాస్పటల్ అయినా నిర్మించాడా, ఒక ఊరికి మంచినీళ్లు అయినా ఇప్పించాడా అని ప్రశ్నించారు. నేడు పల్నాడు జిల్లాకు మణిహారంగా కామేపల్లి గ్రామంలో రూ. 500 కోట్లతో 800 పడకలతో హాస్పటల్, వైద్య విద్యను అభ్యసించేందుకు కాలేజీని నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. నవంబర్ నెల నాటికి 200 పడకలతో వైద్యసేవలతో అందుబాటులోకి తీసుకొని వస్తామని, వచ్చే సంవత్సరం పూర్తిగా 800 పడకల హాస్పటల్, వైద్య కళాశాలను అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు. తుమ్మలచెరువు గ్రామానికి రూ. 2 కోట్లతో ప్రతి ఇంటికి మంచినీరు అందించబోతున్నామని ఆయన అన్నారు. అభివృద్ధి అంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని, విమర్శలు చేయటం తగదని ఆయన అన్నారు. 2024 ఎన్నికల్లో 38 వేల మెజార్టీతో అధికారంలోకి రాబోతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విపత్కర పరిస్థితుల్లో నేనున్నానంటూ...



కరోనా సమయంలో పీపీటీ కిట్‌లో..

పిడుగురాళ్ల: కరోనా విలయ తాండవం చేస్తోంది... ఇంట్లో ఉన్న మనిషికి సైతం కరోనా వస్తే పట్టించుకోలేని ఎన్నో కుటుంబాలను కరోనా సమయంలో కళ్లకు కట్టినట్లు కనిపించాయి. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థలో పిడుగురాళ్ల పట్టణం 13వ సచివాలయం రైల్వే స్టేషన్‌లో గురజాల నియోజకవర్గంలోనే మొదటి కరోనా కేసు నమోదు అయింది. ప్రజలు అంతా రెడ్ జోన్ అంటేనే తెలియదు. కొంత ప్రదేశంలో కంచలు వేసి ప్రజలను ఇంటికే పరిమితం చేశారు. వారు ఎక్కడికి వెళ్లలేకుండా ఇంటికి పరిమితం కావాలి, చుట్టాలను ఎవరినైనా సహాయం చేయమని అడిగినా రెడ్ జోన్‌లో ఉన్నారు మేము సహాయం చేయమని చెప్పిన సమయంలో రెడ్ జోన్‌లో 60 రోజుల పాటు ప్రజలకు నిత్యం సరుకులు, వారికి కావాల్సిన మందులను తీసుకొన్ని వచ్చాడు వలంటీర్ నిరంజన్. అంతేకాకుండా మున్సిపాలిటీ సిబ్బందితోపాటు కలిసి బ్లీచింగ్ చల్లించడం, ప్రజలకు మంచినీటి క్యానులను సైతం తాను ఒక క్యాన్‌వేసే వ్యక్తిగా తీసుకుని వచ్చాడు. వారికి ఏమి కావాలన్న తీసుకుని వచ్చి రెడ్‌జోన్‌లో జగనన్న సైనికుడు నిరంజన్ ఉన్నాడనే భరోసా కల్పించాడు. అంతేకాకుండా మండుటెండలో మహిళలు ఉదయానే పొలం పనులకు వెళ్తుంటే జగనన్న చెప్పినట్లుగా వారికి ఉదయానే పింఛన్ ఇవ్వాలనే సంకల్పంతో పంట పొలాల వద్దకు వెళ్లి వారి వద్ద తమ్ము తీసుకుని వారికి పింఛన్ అందజేసి తాను జగనన్న సైనికుడిని అని నిరుపించాడు.



పొలం వద్దకు వెళ్లి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ నిరంజన్

జగనన్న సైనికుడిలా పని చేయడమే నా లక్ష్యం..



జగనన్న ఆశయాలకు అనుగుణంగా జగనన్న సైనికుడిలా పని చేస్తానని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చేయటమే తన లక్ష్యమని, పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా పని చేయటమే తన లక్ష్యం. – ముక్కాల నిరంజన్, వలంటీర్

వలంటీర్ ఉన్నాడనే భరోసా కల్పించాడు ..



కరోనా సమయమే కాదు.. నాకే తెలియకపోయినా పలనా పథకానికి మీ ఇంట్లో వారు అర్హులని చెప్పి తమ్ము వేయించుకుని డబ్బులు పడేలా చూస్తాడు. నేనే ఏ సర్టిఫికెట్ కావాలన్న దగ్గర ఉండి తీసుకుని వస్తాడు వలంటీర్ నిరంజన్. – చెరుపూరి భారతి, రైల్వే స్టేషన్ నివాసి

గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు



కారెంపూడి: పేదలకు గ్రామాల్లోనే మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తోందని పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జి శోభారాణి చెప్పారు. మండలంలోని గాదెవారిపల్లె పీహెచ్‌సీని డీఎంహెచ్ఓ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న వారిని వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి రికార్డులు రిజిష్టర్లను తనిఖీ చేశారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో పని చేస్తున్న సిబ్బంది విధి నిర్వహణలో సమయ పాలన పాటించాలని ఆదేశించారు. అలాగే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రజలకు వైద్య పరంగా మరింత భరోసా కల్పించాలని ఆదేశించారు. ఏ సమస్య వచ్చినా డాక్టర్ ఉన్నారనే భరోసా ప్రతి కుటుంబానికి కలగాలన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని అవసరమైతేనే వారిని పీహెచ్‌సీలకు పంపాలని ఆదేశించారు. అనంతరం పెదకొదమగుండ్ల గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌ను తనిఖీ చేశారు. పెదకొదమగుండ్ల గ్రామంలోని పాఠశాలలో నడుస్తున్న వీహెచ్‌సీని కూడా పరిశీలించారు. పాఠశాల నుంచి అద్దె భవనంలోకి వీహెచ్‌సీని మార్చాలని ఆదేశించారు. డాక్టర్ ఆర్ ఆంజనేయులునాయక్, డాక్టర్ ఎం విజయానాయక్ జిల్లా వైద్యాధికారి వెంట ఉన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి పలువురి చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ పీఆర్కే

వెల్దుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న బృహత్తర అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరారు. మండలంలోని గుండ్లపాడుకు చెందిన మండల పరిషత్ అధ్యక్షుడు చింతా శివరామయ్య, ఆదినారాయణల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన యర్రంశెట్టి బాల వెంకటేశ్వర్లు, తోట పెద వెంకటేశ్వర్లు, తోట సత్యనారాయణ, సాని మల్లిఖార్జునరావు, తోట ఆంజనేయులు, తోట శ్రీను, తోట మహేష్, తోట మురళీ, తోట సుబ్బారావులతో పాటు మరో 15 కుటుంబాలకు చెందిన వారు గతంలో తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉండేవారని, వీరికి టీడీపీలో సరైన ప్రాధాన్యత లభించకపోవడంతో సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీని వీడి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి చేరిన వారికి పీఆర్కే కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ సీఎం జగన్ బిసిల పట్ల ఎంతో అభిమానంతో ఉన్నారన్నారు. వారి సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. నవరత్నాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి కుటుంబాల్లో సంతోషాలు నింపారన్నారు. జగన్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు జరుగుతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారికి అన్ని విధాలా సహకరిస్తానన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట నారాయణ, మాజీ సర్పంచ్‌లు తోట అంజనేయులు, శ్రీనివాసరావు, జవిశెట్టి శ్రీనివాసరావు, జవిశెట్టి చంద్రమౌళి పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాసు ఆధ్వర్యంలో పార్టీలో చేరిక



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్లరూరల్: భారతదేశంలో మొట్టమొదటి సారిగా 60 నుంచి 70 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు క్యాబినేట్‌లో సముచిత స్థానం కల్పించిన ఏకైక వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని గురజాల నియోజకవర్గ శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో తెలుగు దేశం పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలోకి ముస్లిం, ఎస్సీ కుటుంబాల నుంచి 60 కుటుంబాలను ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఒక నిబద్ధత కలిగిన వ్యక్తి అని, ఆయన పరిపాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సముచిత స్థానం కల్పించాలన్నదే ఆయన లక్ష్యమన్నారు. గురజాల నియోజకవర్గంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, మార్కెట్ యార్డు పదువులు ఏ నామినెడ్ పదువుల్లోనైనా బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలకు 70 శాతం అవకాశం కల్పించామన్నారు. గురజాల నియోజకవర్గంలో 32 వేల ఓట్లు ఉన్న ముస్లిం మైనార్టీలకు ఒక పదవి అయినా ఇచ్చారని ఆయన అన్నారు. మనందరి ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకిరాగానే గురజాల నియోజకవర్గంలో మున్సిపల్ చైర్మన్‌గా మార్కెట్‌యార్డు చైర్మన్‌గా, మున్సిపల్ వైస్ చైర్మన్‌గా, సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా, మరి ఇతర పదవులు కూడా ఇచ్చిన ఘనత మన పార్టీదేనని ఆయన అన్నారు. అందుకే మన పార్టీ వైపు అందరు అకర్షితులై వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారని,దానికి నిదర్శనమే ఈ చేరికలు అన్నారన్నారు. షేక్ ప్రింటింగ్ సైదా, షేక్ కనిగిరి మోదిన్ షా, షేక్ చిన్న దస్తగిరి, మున్నీ, షేక్ నన్నెసా, షేక్ వలి, షేక్ బాజీ, మీరావలి, షేక్ చిన్న సైదా, ఫియాజ్, చిన్న నాగుల్ మీరా, తుపాకుల మరియబాబు, యోహాన్, వేముల లాబాను, వంగిపూరి దానియేలు వారితోపాటు 60 కుటుంబాల వారికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి వైఎస్సార్ సీపీ పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు.

వలంటీర్ల సేవలు దేశానికే ఆదర్శం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



వలంటీర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాసు

పిడుగురాళ్లరూరల్: వలంటీర్లు ఎక్కడా కుంగిపోవద్దని, నిస్సాయతకు గురికావద్దని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో వలంటీర్ల సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలను పనంగా పెట్టి వారికి సేవలు అందించిన ఘనత వలంటీర్లదని, కుటుంబ సభ్యులు కూడా దగ్గరకు రాని సమయంలో మేము ఉన్నామంటూ వారికి భరోసా ఇచ్చి వారికి ఎన్నో సేవలు అందించారన్నారు. అలాంటి వలంటీర్లను పవన్ కల్యాణ్, చంద్రబాబు విమర్శలు చేయడం తగదని ఆయన అన్నారు. పవన్ కల్యాణ్ మాట్లాడితే వైఎస్సార్ సీపీ నాయకులను అసెంబ్లీల్లో కూడా అడుగు పెట్టనివ్వమని అంటున్నారని, అసెంబ్లీ ఏమైనా నీ బాబు జాగిరా అని ప్రశ్నించారు. ఒక అడుగు కూడా పెట్టనివ్వమంటున్నారు. మేము వందమందికి పైగా అసెంబ్లీలో అడుగు పెట్టామని, ముందు అసెంబ్లీల్లో అడుగు పెట్టు అని ఆయన అన్నారు. తొమ్మిది నెలల్లో ఎన్నికలు జరగబోతున్నాయని అప్పుడు తెలుస్తోంది. ఎవరు అసెంబ్లీల్లో అడుగు పెడతారో, లేదో తెలుస్తోందన్నారు. అనేక జాతీయ మీడియాలు 20 నుంచి 22 ఎంపీ స్థానాలు వైఎస్సార్ సీపీ పార్టీ విజయకేతనం ఎగరవేయబోతున్నాయన్నారు. వలంటీర్లు ఆకతాయి మాటలు పట్టించుకోవద్దని, విమర్శలు వస్తుంటాయి, పోతుంటాయి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థ పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కాశయ్య, ఎంపీపీ అల్లు సత్యవతి, పిచ్చిరెడ్డి, సర్పంచ్ బైరపోగు కుమారి ఏలయ్య, ఉప సర్పంచ్ రాగిడి రాజారావు, ఎంపీటీసీ హస్సాన్‌వలి, మాజీ సర్పంచ్ ముత్యం ఉమామహేశ్వరరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి రామిరెడ్డి, గున్నంరెడ్డి రమణారెడ్డి, కత్తెరపు రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే జగనన్న సురక్ష

మిట్టగుడిపాడు(రెంటచింతల): ప్రజా సంక్షేమానికే ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతి కుటుంబానికి ఒక రక్ష అని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని మిట్టగుడిపాడు గ్రామంలో ఇన్‌చార్జి సర్పంచ్ గొట్టం వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని విధంగా ప్రజలకు క్షేత్రస్థాయిలోనే వారికి అవసరమైన కులం, ఆదాయం, నివాసం, అడంగళ్, పింఛన్, రేషన్ కార్డు, వితంతు, కుటుంబ విభజన తదితర 11 రకాల ధృవీకరణ పత్రాలను ఉచితంగా అందచేయడానికి జగనన్న సురక్ష కార్యక్రమం సీఎం జగన్ ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు ఉచిత సేవలతో పాటు వారి సమస్యలు తెలుసుకుని వాటిని అక్కడి కక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ రకాల సేవలకోసం, పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులైన 67 మందికి ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమలో ఇన్‌చార్జి సర్పంచ్ గొట్టం వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ కట్టేకోట పుల్లారావు, మండల సచివాలయాల కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి, ఈఓ పీఆర్డీ సీహెచ్ రామచంద్రరావు, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ కొత్తా నరేంద్రారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ జే.రాజారావు, ఆర్ఐ దాసరి కాతారావు, కార్యదర్శి జి. అనంత కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో 394 అర్జీల పరిష్కారం

కారెంపూడి: మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామంలో బుధవారం అధికారులు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 394 అర్జీలను అధికారులు పరిష్కరించారు. వెంటనే వారికి తగిన ధ్రువీకరణ పత్రాలు కూడా పంపిణీ చేశారు. వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలతో పాటు వన్‌బీ అండంగల్ లాంటివి కూడా అధికారులు అందించారు. గ్రామ సభను అధికారులు బుధవారం నిర్వహించారు. ఎంపీడీఓ జి శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్ జి శ్రీనివాస్, సర్పంచ్ జవ్వాజీ నాగేంద్రమ్మ, ఎంపీటీసీలు కొంగర ఇందిరాదేవి, గాడిపర్తి రమాదేవిపూర్ణయ్య, మాజీ సర్పంచ్ ఉన్నం గిరి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామ వైఎస్సాసీపీ నాయకులు పాల్గొన్నారు.

దుర్గి: గత కొన్ని రోజులుగా మండలంలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. బుధవారం దుర్గి సచివాలయం 2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమకు కావాల్సిన ధ్రువపత్రాలను పొందారు. జెడ్పీటీసి సభ్యులు శెట్టిపల్లి యలమంద మాట్లాడుతూ సీఎం జగన్ నిరుపేద ప్రజల పట్ల తన నిస్వార్థ సేవను అందిస్తూ వారి పురోగాభివృద్ధికి తోడ్పడుతున్నాడన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్ మాట్లాడుతూ ప్రతి సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన అందరూ ఉపయోగించుకోవాలని జగనన్న ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం పేద ప్రజలకు చాలా ఉపయోగమన్నారు. రికార్డు స్థాయిలో 831 రకాల ధ్రువపత్రాలను అధికారులు లబ్ధిదారులకు అందజేశారు. క్యాస్ట్ 361, ఆదాయం 419, ఆధార్ మొబైల్ లింకు 35, సీసీఆర్‌సి కార్డు 4, రైస్ కార్డులు 4 తదితర సేవల పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె సమతావాణి, సర్పంచ్ రాయపాటి మాణిక్యం, ఎంపీటీసి కటకం గోపాల్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు యకటీల బుచ్చిబాబు, కటకం చిన వెంకటయ్య, చెన్నుపాటి సీతారామయయ, తురక శ్రీను, సచివాలయ కన్వీనర్లు యకటీల శ్రీను, తోటకూర వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీను, అధికారులు ఎఓ అమీర్ రెడ్డి, ఈఓపిఆర్‌డి జిఎల్ఎస్ గుప్తా, హౌసింగ్ ఎఈ రాణి, టిఆర్ఎఈ వెలుగొండారెడ్డి, ఎపిఓ జి వెంకటేశ్వరరావు, ఎస్ రాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులున్నారు.



అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, కమిషనర్ రమణబాబు

ముటుకూరులో జగనన్న సురక్ష సర్వే

దుర్గి: జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి ముందస్తుగా నిర్వహిస్తున్న సర్వేలో ముటుకూరు గ్రామంలో ఎంపీడీఓ కె సమతావాణి పాల్గొన్నారు. ఈ నెల 17న సోమవారం గ్రామంలో నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి అర్హత ఉండి ధ్రువపత్రాలు లేని లబ్ధిదారులను గుర్తించడానికి స్థానిక సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి ఆమె ఆయా గృహాలను సందర్శించారు. ప్రతి వలంటీర్ తప్పనిసరిగా వారి క్లస్టర్‌లోని గృహాలను సందర్శించి వారికి కావాల్సిన పత్రాలను అడిగి తెలుసుకుని వివరాలు నమోదు చేయాలన్నారు. ముటుకూరు 1,2 సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి జగనన్న సురక్ష అమలు తీరుతెన్నుల పై సమీక్షించారు. వారికి పలు సూచనలు చేశారు. ముటుకూరు 2 సచివాలయానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక సిబ్బంది, పంచాయితీ సెక్రెటరీ వెంకటరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఓ తోటకూర శంకర్, సచివాలయ సిబ్బంది రాజ్‌కుమార్, రమ్య, లలిత, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్‌ను పంపిణీ చేస్తున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, అధికారులు

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

దాచేపల్లి : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరమౌతున్నాయని జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని భట్రుపాలెంలో ఈ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించి ప్రజలకు పలు రకాల సర్టిఫికెట్లు అందజేశారు. గత ప్రభుత్వంలో పరిష్కరం కాని ప్రజల సమస్యలు జగనన్న సురక్ష ద్వారా పరిష్కరమౌతున్నాయని జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి చెప్పారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కందుల జాను, సర్పంచ్ భూక్యా కొండానాయక్, ఎంపీటీసీ రెడ్యానాయక్, తహశీల్దార్ టి. ప్రవీణ్‌కుమార్, ఎంపీడీఓ శోభారాణి, వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, ఉపసర్పంచ్ జగదీష్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మారెడ్డి, స్థానికులు కల్యాణ్‌నాయక్, మంత్రునాయక్ పాల్గొన్నారు.

మాచర్ల: ప్రతి ఒక్క పేదవాడు అర్హత కలిగి ఉంటే సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ కోరారు. మున్సిపల్ కమిషనర్ రమణబాబు ఆధ్వర్యంలో 16 వార్డులో బుధవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని, అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబాన్ని అభివృద్ధి చేస్తూ, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఆయన బాటలోనే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పయనిస్తూ నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కిషోర్ చెప్పారు. ఈ సందర్భంగా రెండు వార్డులలో పలువురుకి కుల, ఆదాయంతో పాటు పలు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

• నేడు పిన్నెల్లి, మోర్జంపాడులో జగనన్న సురక్ష

మాచవరం: మండలంలోని మోర్జంపాడు-2, పిన్నెల్లి-1 గ్రామ సచివాలయాల పరిధిలో నేడు మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. ఆయా గ్రామాల్లోని సచివాలయాల పరిధిలోని వలంటీర్లు చేపట్టిన ఇంటింట సర్వేలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

• ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయం

పిడుగురాళ్ల: పట్టణంలోని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పిల్లలగడ్డకు చెందిన పేద ముస్లిం యువతి వివాహానికి డబుల్‌కాట్ మంచాన్ని అందజేశారు. అలాగే యువతి బిలాల్ మసీదు ముస్లిం యూత్ సభ్యులు రూ. 11 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ముజీద్, ఆరీఫ్, గోల్డ్ సైదా, మస్తాన్‌వలి పాల్గొన్నారు.